క్లుప్తంగా

దరఖాస్తుల ఆహ్వానం

ఎల్కతుర్తి : ఎల్కతుర్తి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ జూనియర్ కళాశాలలో 2025–26 విద్యా సంవత్సరానికి నర్సింగ్ సబ్జెక్ట్ బోధించేందుకు గెస్టు టీచర్ నియామకానికి (ఎంఎస్సీ) నర్సింగ్, బీఎస్సీ నర్సింగ్ చదివిన మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ అనితాదేవి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 30వ తేదీన సాయంత్రం 5గంటల్లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. హనుమకొండ జిల్లాకు చెందినవారు మాత్రమే అర్హులని పేర్కొన్నారు.

మార్కెట్ చైర్మన్‌కు సన్మానం



పరకాల : వరంగల్ జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ ఫోరం జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డిని పాలకవర్గం మంగళవారం ఘనంగా సన్మానించింది. వైస్ చైర్మన్ రవీందర్, డైరెక్టర్లు భిక్షపతి, కమల, రుద్రమదేవి, కుమారస్వామి, వెంకటరాజిరెడ్డి, రాజయ్య, రంజాన్, విజయ్ పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేత

నడికూడ : కేంద్రం ప్రభుత్వం మంజూరు చేసిన జాతీయ ఉపాధి హామీ పథకం మెటీరియల్ కాంపోనెంట్ నిధులు రూ.1200 కోట్లను వెంటనే గ్రామపంచాయతీలకు విడుదల చేయాలని నడికూడ మాజీ సర్పంచ్ రవీందర్ రావు మంగళవారం ఎంపీడీఓకు వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీల బలోపేతానికి కృషిచేయాలని అన్నారు.

వైన్‌షాప్ నిర్వాహకులపై చర్య తీసుకోవాలి

నడికూడ : మండల కేంద్రంలోని పార్క్‌లైన్ వైన్ షాపు నిర్వాహకులు ఎమ్మార్పీ కంటే ఎక్కవకు మద్యం విక్రయిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర దేవేందర్ ఆరోపించారు. ఈ మేరకు మంగళవారం పరకాల ఎక్సైజ్ సీఐకి వినతిపత్రం అందించారు. నాయకులు తిరుపతిరెడ్డి, రవీందర్, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

దుగ్గొండి : కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గురుమూర్తి శివకుమార్ కోరారు. మండలంలోని గిర్నిబావిలో పార్టీ మండల అధ్యక్షుడు నేదురు రాజేందర్ అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన సమావేశానికి శివకుమార్ అతిథిగా హాజరై మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని బూత్‌ల్లోనూ సమర్థవంతంగా పని చేయాలని సూచించారు. ప్రజలతో మమేకయ్యేలా కార్యక్రమాలు రూపొందించుకోవాలని చెప్పారు. నూతన ఓటర్లను ఆకర్షించేలా కార్యాచరణ చేపట్టాలన్నారు. సమావేశంలో నాయకులు కొండపాక మధు, చిరంజీవి, దూలం రామకృష్ణ, వేణుమాధవ్, లింగన్న, పెండ్యాల తిరుపతి, నరేశ్, నూతనకంటి శ్రీనివాస్, లింగాచారి, విఘ్నేశ్ గౌడ్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్పస్వామికి అభిషేకాలు

నర్సంపేట : పట్టణంలోని శ్రీధర్మశాస్త్ర అయ్యప్పస్వామి ఆలయంలో ఆలయ సేవా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధవ శంకర్ గుప్తా, అధ్యక్షుడు సైఫా సురేశ్ ఆధ్వర్యంలో అయ్యప్పస్వామి పంచలోహ విగ్రహానికి మంగళవారం అభిషేక పూజలు నిర్వహించారు. పట్టణానికి చెందిన బాదం శ్రావణి రంజిత్‌కుమార్, శింగిరికొండ స్వరాజ్యలక్ష్మి ఉపేందర్ దంపతులతోపాటు రేపల రోహిత్‌కుమార్ తల్లి రజిత, పాల్గొనగా అభిషేక పూజలు చేశారు. అనంతరం ఆలయ చైర్మన్ మాధవశంకర్ మాట్లాడుతూ దాతలు ఆలయ అభివృద్ధికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు దొడ్డ రవీందర్, చింతల కమలాకర్‌రెడ్డి, మాదారపు చంద్రశేఖరం, శ్రీరాం ఈశ్వరయ్య, ఇరుకుల్ల వీరలింగం, దామోదర్, గోగుల రాణాప్రతాప్‌రెడ్డి, శింగిరికొండ ఉపేందర్, షానగంటి కరుణాకర్, భూపతి లక్ష్మీనారాయణ, శింగిరికొండ వేణుగోపాల్, సురేశ్, బండారుపల్లి చెంచారావు, శ్రీరాముల శంకరయ్య, దొడ్డ వేణు, మల్యాల రాజు, పాలకుర్తి శ్రీనివాస్, వజినపల్లి శ్రీనివాస్, అనంతుల రాము, సుదర్శన్, కొత్తిమీర కరుణాకర్, అర్చకుడు దేవేశ్ మిశ్రా, తదితరులు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ


దుగ్గొండి : మండల కేంద్ర శివారులో ఎస్సై రావుల రణధీర్‌రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు మంగళవారం వాహనాల తనిఖీ చేపట్టారు. వాహనాల రిజిస్ట్రేషన్, నంబర్ ప్లేట్, వాహనదారుల లైసెన్స్, తదితరాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. హెల్మెట్ ధరించని పలువురికి జరిమానా విధించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడారు. వాహనదారులు ప్రభుత్వ నిబంధనలు పాటించాలని సూచించారు.

రోడ్డెక్కుతున్న కేజ్‌వీల్స్



కేజ్‌వీల్స్‌తో ధ్వంసమైన పరకాల-కనపర్తి రోడ్డు

పరకాల-కనపర్తి రోడ్డుపై వెళ్తున్న కేజ్‌వీల్స్ ట్రాక్టర్



- హెచ్చరికలతోనే సరిపెడుతున్న ఆర్‌అండ్‌బీ శాఖ అధికారులు
- ధ్వంసమవుతున్న రోడ్లు

పరకాల : ఖరీఫ్ పంటసాగు ఆరంభంలో కేజ్‌వీల్స్ రోడ్లెక్కడంతో రోడ్లు పూర్తిగా ధ్వంసమవుతుంది. కేజ్‌వీల్స్‌ను రోడ్డుపై నడిపిస్తే జరిమానాతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆర్‌అండ్‌బీ అధికారులు హెచ్చరిస్తున్నా రైతులు, ట్రాక్టర్ డ్రైవర్లు పెడచెవిన పెడుతున్నారనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వం కోట్లు ఖర్చు చేసి నిర్మించిన తారు రోడ్లపై కేజ్‌వీల్స్ నడపి ధ్వంసం చేస్తూ ఇతర వాహనాదారుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని పలువురు ఆగ్రహిస్తున్నారు. మండలంలోని ఏ గ్రామానికి వెళ్లినా కేజ్‌వీల్స్ రాకపోకలతో రోడ్డు పూర్తిగా దెబ్బతిని కనిపిస్తోందని, కొన్ని చోట్ల రోడ్లంతా గుంతలు, గొయ్యిలు ఏర్పడ్డాయని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పొలాల్లోనే కేజ్‌వీల్స్ అమర్చుకునేలా అధికారులు చర్యలు చేపట్టాలని, నిబంధనలు ధిక్కరిస్తే కేజ్‌వీల్స్ వాహనదారులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. కేజ్‌వీల్స్ డ్రైవర్లకు అవగాహన కల్పించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

రోడ్డుపై వెళ్లాలంటే నరకం



పరకాల నుంచి పైడిపల్లి, కనపర్తి వెళ్లాల్సిన రోడ్డు కేజ్‌వీల్స్ వాహనాల వలన చాలా ప్రమాదకరంగా మారింది. రాత్రి సమయంలో వాహనాలు అదుపుతప్పి ప్రమాదాలకు గురవుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి కేజ్‌వీల్స్ వాహనదారులపై చర్యలు తీసుకోవాలి.

-ఒంటేరు శివ, వాహనదారుడు

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి



వేలేరు : కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

వేలేరు : ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని యూఎస్‌పీసీ మండల కమిటీ సభ్యులు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో యూఎస్‌పీసీ ఆధ్వర్యంలో నిర్వహించే రాష్ట్రవ్యాప్త నిరసన కరపత్రాలను మంగళవారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. ఆగస్టు 1న రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో, ఆగస్టు 23న హైదరాబాద్‌లో జరిగే నిరసన కార్యక్రమాల్లో ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఉపాధ్యాయులు జ్ఞానేశ్వర్, సదయ్య, భాస్కర్, శ్రీధర్, రవి, సత్తార్, సదానందం, మహేందర్ రెడ్డి, రమేశ్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

దామెర : ఉపాధ్యాయుల, విద్యారంగ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని టీఎస్ యూటీఎఫ్ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పెండెం రాజు కోరారు. మంగళవారం మండలంలోని వివిధ పాఠశాలను సందర్శించి సభ్యత్వ నమోదు చేపట్టారు. ఉపాధ్యాయుల ప్రమోషన్లు, బదిలీల షెడ్యూల్‌ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఆగస్టు 1న ఏకశిలా పార్కు వద్ద జరిగే ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. జిల్లా కమిటీ సభ్యులు సోమయ్య, సత్యనారాయణ, సుదర్శన్, సతీశ్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ప్రభుదేవ్ ఎంపిక

ధర్మసాగర్ : మండల కేంద్రానికి చెందిన గంగారపు ప్రభుదేవ్ జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి రన్నింగ్ పోటీల్లో సెయింట్ గ్యాబ్రియల్ స్కూల్ ఫాతిమానగర్ తరుపున పాల్గొని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. జిల్లాస్థాయి పోటీల్లో 600,60 మీటర్లు రన్నింగ్ చేసి మొదటిస్థానంలో నిలిచారు. ఈ మేరకు ప్రభుదేవ్ ఆగస్టు 3,4 తేదీల్లో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి రన్నింగ్ పోటీల్లో పాల్గొననున్నారు. జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ సారంగపాణి చేతుల మీదుగా మెడల్ అందుకున్నారు.

గురుకుల విద్యార్థినులకు వైద్యపరీక్షలు



ఆత్మకూరు : మండలంలోని గుడెప్పాడ్‌లో గల ఎంజేపీ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థినులకు మంగళవారం ఆర్‌బీఎస్‌కే ఆధ్వర్యంలో వైద్యపరీక్షలను నిర్వహించి మందులు పంపిణీ చేశారు. విద్యార్థినులకు పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ స్వాతి పాల్గొన్నారు.

వ్యవసాయ కళాశాల విద్యార్థులకు అవగాహన



పంట క్షేత్రాలను పరిశీలిస్తున్న వ్యవసాయ కళాశాల విద్యార్థులు

దామెర : మండలంలోని పులుకుర్తి గ్రామంలో వరంగల్ వ్యవసాయ కళాశాలలో మూడో సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు మంగళవారం మండల వ్యవసాయ అధికారి అల్లె రాకేష్, అధ్యాపకులు డాక్టర్ కిశోర్‌కుమార్ అవగాహన కల్పించారు. వ్యవసాయ పంట క్షేత్రాల సందర్శన అనంతరం పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రధాన పంటల సాగు పద్ధతులు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ రాజు, డాక్టర్ నరేందర్, డాక్టర్ శివకృష్ణ, డాక్టర్ రాంబాబు, వంశీకృష్ణ, ఏఈఓ రామకృష్ణ, రైతులు లక్ష్మణ్, రాజు, సర్వేశం, రమేశ్, రాంబాబు, మహేందర్‌తో పాటు స్థానికులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో నాగులచవితి



ధర్మసాగర్ : పూజల్లో పాల్గొన్న కుడా చైర్మన్ వెంకట్రాంరెడ్డి

ధర్మసాగర్ : మండలంలోని క్యాతంపల్లి గ్రామంలో గల నవనాగ క్షేత్రంగా ప్రసిద్ధిగాంచిన నవనాగ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి దేవస్థానంలో మంగళవారం నాగులపంచమి వేడుకలు అంబరాన్నంటాయి. నవనాగ సుబ్రహ్మణ్యేశ్వరస్వామికి భద్రకాళి శేషు ఆధ్వర్యంలో శతఘటాభిషేకం నిర్వహించారు. కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాంరెడ్డి, మాజీ కార్పొరేటర్ రమణారెడ్డి, అశోక్ రెడ్డి, ధర్మసాగర్ ఎంపీడీఓ అనిల్ కుమార్, సూపరింటెండెంట్ రామ్మోహన్, భద్రకాళి దేవస్థాన ధర్మకర్తలు శ్రవణ్‌కుమార్ రెడ్డి, పూర్ణచందర్, రాము, కృష్ణ మోహన్, బక్కిరాజు, మాజీ సర్పంచ్‌లు రాజిరెడ్డి, రవీందర్, పంచాయతీ కార్యదర్శి సుప్రియ, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అభిషేకాలు నిర్వహించారు. ఆగస్టు 22వ తేదీన ఆశ్లేష నక్షత్రంలో ఆశ్లేష బలిపూజ నిర్వహించనున్నట్లు తెలిపారు. పాల్గొనేవారు గోత్రనామాలు నమోదు చేసుకోవాలని ఆలయ చైర్మన్ గంటా పవన్‌శర్మ తెలిపారు.

శాయంపేట : శ్రావణమాస మంగళవారాన్ని పురస్కరించుకొని మండలంలో నాగులపంచమిని భక్తులు భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. మహిళలు పుట్టలో పాలు పోసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల కేంద్రంలోని శివమార్కండేయస్వామి, మత్స్యగిరి స్వామి ఆలయాల్లో, తహరాపూర్‌లోని నాగేంద్రస్వామి, పెద్దకోడెపాక రాజరాజేశ్వరస్వామి ఆలయ ప్రాంగణాల్లో గల పుట్టలను పూలతో అలంకరించారు. నాగేంద్ర స్వామి విగ్రహాలకు పసుపు, కుంకుమ పెట్టి నారికేళములు నైవేద్యంగా సమర్పించారు. అంతకుముందు సుబ్రహ్మణేశ్వరస్వామికి పాలతో క్షీరాభిషేకం నిర్వహించారు. అనంతరం శివాలయంలో శివుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి అర్చనలు చేశారు.

ఆలయ అర్చకులు ఆరుట్ల కృష్ణమాచార్యులు, మార్త రాజ్‌కుమార్, అనుదీప్ శర్మ పంచామృతాలతో అభిషేకాలు చేశారు. ఆలయ చైర్మన్‌లు సూర్యప్రకాశ్, భిక్షపతి, భక్తులు పాల్గొన్నారు.

ఆత్మకూరు : మండల కేంద్రంలోని మహాదేవస్వామి ఆలయంలో మంగళవారం నాగుల పంచమి వేడుకలు ఘనంగా జరిగాయి. అర్చకులు శరత్‌శర్మ, శ్రవణ్ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. నాగేంద్ర స్వామికి పంచామృతాలతో అభిషేకాలు చేశారు. భక్తులు పుట్టలో పాలు పోసి పూజలు చేశారు.

ఎల్కతుర్తి : శ్రావణమాసం నాగుల పంచమిని పురస్కరించుకుని ఎల్కతుర్తి, భీమదేవరపల్లి మండల్లాలోని పలు శివాలయాల్లో మంగళవారం వేడుకలు ఘనంగా జరిగాయి. సుబ్రహ్మణేశ్వరస్వామికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి

దామెర : మండలంలోని ఊరుగొండ గ్రామంలో గల శివనాగేంద్రస్వామి ఆలయంలో మంగళవారం నాగుల పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి భక్తి శ్రద్ధలతో నాగేంద్రస్వామికి పాలు, పండ్లు, ధూపదీప నైవేద్యం, టెంకాయలు సమర్పించారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఎస్సై అశోక్ సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.



దామెర : ఊరుగొండలో..



ఆత్మకూరు : పూజలు చేస్తున్న భక్తులు



శాయంపేటలో..

ఐనవోలులో కాలభైరవస్వామి..!

- సోషల్ మీడియాలో వైరల్



విగ్రహానికి కలర్లు వేసిన యువకులు

ఐనవోలు : ఐనవోలు దేవునిగుట్ట దిగువ భాగం తాళ్లకుంట కట్టవద్ద గల ఒక గుండుపై కాలభైరవస్వామి వెలసి ఉన్నట్లు కడిపికొండ, ఐనవోలు, పున్నేలుకు చెందిన పలువురు యువకులు సోషల్ మీడియాలో వైరల్ చేశారు. సోమవారం ఐనవోలు మల్లన్నను దర్శించుకున్న భక్తులు కాలభైరవ స్వామి గురించి అర్చకులు, గ్రామస్తుల ద్వారా తెలుసుకుని తాళ్లకుంట కట్ట వద్ద తుప్పల్లో సుమారు రెండు గంటల పాటు శ్రమించి గుండుపై స్వామి రూపాన్ని గుర్తించారు. మంగళవారం సదరు యువకులు ఆ ప్రాంతానికి వెళ్లి కలర్లు వేసి కాలభైరవస్వామిగా సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నారు. ఈ విషయంపై ఐనవోలు ఈఓ అద్దంకి నాగేశ్వర్ రావును వివరణ కోరగా తన దృష్టికి రాలేదని ఆయన పేర్కొన్నారు.

డంపింగ్‌యార్డ్‌ను వినియోగించుకోవాలి

- డీపీఓ రమాకాంత్



డంపింగ్‌యార్డును పరిశీలిస్తున్న డీపీఓ రమాకాంత్

శాయంపేట : గ్రామాల్లో నిర్మించిన డంపింగ్‌యార్డ్‌లను వినియోగించుకోవాలని డీపీఓ రమాకాంత్ సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని డంపింగ్‌యార్డును, పారిశుద్ధ్య పనులను ఆయన పరిశీలించారు. అనంతరం ద్విచక్ర వాహనంపై గ్రామంలో తిరుగుతూ పచ్చదనం పరిశుభ్రతను పరిశీలించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పంచాయతీ కార్యదర్శుల సమావేశంలో పాల్గొన్నారు. గ్రామ పంచాయతీ సిబ్బంది గ్రామంలోని తడి, పొడి చెత్తను సేకరించి డంపింగ్ యార్డ్‌లో వేరు చేసి ఎరువులను తయారు చేయాలని సూచించారు. వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉంటుందని, గ్రామాల్లోని సైడ్ డ్రైనేజీలు, రోడ్లు ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని అన్నారు. గ్రామాలు పరిశుభ్రంగా ఉండేలా పంచాయతీ కార్యదర్శులు చొరువ చూపాలన్నారు. నర్సరీలు, పల్లె ప్రకృతి వనాల్లోని మొక్కలు, చెట్లు ఎండిపోకుండా చూసుకోవాలన్నారు. అనంతరం గ్రామ పంచాయతీలో రికార్డులు పరిశీలించారు. ఆయన వెంట ఎంపీఓ రంజిత్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి రత్నాకర్, గ్రామ పంచాయతీ సిబ్బంది ఉన్నారు. అంతకుముందు మండల కేంద్రంలో ఆశ వర్కర్లు, అంగన్‌వాడీ సిబ్బంది డ్రై డేలో భాగంగా పరిశుద్ధ్య పనులు చేపట్టారు.

బీసీలంటే మాజీ ఎమ్మెల్యేకు చిన్నచూపు



మాట్లాడుతున్న రవీందర్

శాయంపేట : భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంటరమణారెడ్డి బీసీలను చిన్నచూపు చూస్తున్నారని బీసీ సంఘం మండల నాయకుడు గుర్రం రవీందర్ ఆరోపించారు. మంగళవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. ఈనెల 27వ తేదీన మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ భూపాలపల్లిలో ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించగా బీసీ వర్గానికి చెందిన శాసనమండలి ప్రతిపక్ష నాయకుడు సిరికొండ మధుసూదనాచారిని తక్కువ చేసి మాట్లాడారని ఆరోపించారు. రానున్న రోజుల్లో బీసీ నినాదంతో భూపాలపల్లి నియోజకవర్గంలో సిరికొండ మధుసూదనాచారిని ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామని చెప్పారు. మధుసూదనాచారి హయాంలో భూపాలపల్లి నియోజకవర్గాన్ని రూ.2,500 కోట్లతో అభివృద్ధి పనులను చేపట్టినట్లు గుర్తుచేశారు. గత ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీ గండ్ర వెంకటరమణారెడ్డికి టికెట్ ఇచ్చిందని, ఆయన గెలుపు కోసం తాము ప్రచారం చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గణేశ్, సారయ్య, రమేశ్, మహేందర్, కర్ణాకర్, నాగరాజు, సుమన్, తరుణ్‌గోపి, రంజిత్, రాజ్ మహ్మద్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

‘స్థానిక’ ఎన్నికల్లో సత్తా చాటాలి

- బీజేపీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు సంతోశ్‌రెడ్డి



మాట్లాడుతున్న సంతోశ్‌రెడ్డి

ఆత్మకూరు : రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటాలని ఆ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు కొలను సంతోశ్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం జరిగిన ఆత్మకూరు, దామెర మండలాల కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అత్యధిక స్థానాలు గెలుచుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ మోసాలను ఎండగట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ కాళీప్రసాదరావు, డాక్టర్ విజయ్‌చందర్‌రెడ్డి, డాక్టర్ సంతోశ్‌కుమార్, మండల ఐలయ్య, రాజయ్య యాదవ్, సమ్మిరెడ్డి, సత్యనారాయణరావు, గురు ప్రసాద్, జయంత్ లాల్, శ్రీరామ్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, ఆత్మకూరు, దామెర మండలాల అధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డి, రాజ్‌కుమార్, సదానందం, సత్యనారాయణ, వేణుగౌడ్, పైడి ఆచార్య పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి



సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై

వేలేరు : సైబర్ నేరాలపై ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఎస్సై అజ్మీర సురేశ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని గురుకుల పాఠశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుత కాలంలో సైబర్ నేరగాళ్ల ఆగడాలు పెరిగిపోయాయని, ఎవరైనా అపరిచిత వ్యక్తుల నుంచి ఫోన్లు వస్తే స్పందించొద్దని అన్నారు. బ్యాంకు నుంచి ఫోన్ చేసి ఓటీపీలు, ఖాతా వివరాలు అడిగితే చెప్పొద్దని అన్నారు. సైబర్ నేరాలపై విద్యార్థులు వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. సైబర్ నేరాలు, సోషల్ మీడియా, ఆన్‌లైన్ గేమ్స్, లోన్ యాప్స్ వలన కలిగే నష్టాలను వివరించారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ రౌతు అజయ్‌కుమార్, పోలీస్ సిబ్బందితో పాటు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

‘ఏరువాక శాస్త్రవేత్తల’ సందర్శన



మొక్కజొన్న పంటను పరిశీలిస్తున్న శాస్త్రవేతలు

ఎల్కతుర్తి : మండలంలోని వల్భాపూర్, పెంచికలపేట గ్రామాల్లో వ్యవసాయ అధికారులు వరంగల్ ఏరువాక కేంద్రం వరంగల్ శాస్త్రవేత్తలతో కలిసి మంగళవారం పంటక్షేత్రాలను సందర్శించారు. మొక్కజొన్న, పత్తి పంటలో రసంపీల్చే పురుగుల బెడద ఉందని గ్రహించినట్లు చెప్పారు. మొక్కజొన్నలో కొత్తగా బ్లాక్ టిప్స్ గుర్తించామన్నారు. వాటి నివారణకు రైతులు పాటించాల్సిన సస్యరక్షణ చర్యలను వివరించారు. వ్యవసాయశాఖ అధికారులు సూచనలు పాటించాన్నారు. వరంగల్ ఏరువాక శాస్త్రవేత్తలు డాక్టర్ విజయ్‌భాస్కర్, నాగభూషణం, విశ్వతేజ, వ్యవసాయ అధికారి రాజ్‌కుమార్, ఏఈఓ తిరుపతి రైతులు పాల్గొన్నారు.

సహకార సంఘం అభివృద్ధికి కృషిచేయాలి



సభ్యత్వం అందజేస్తున్న చైర్మన్ శరత్

శాయంపేట : ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అభివృద్ధికి ప్రతిఒక్కరూ కృషిచేయాలని పీఏసీఎస్ చైర్మన్ కుసుమ శరత్ కోరారు. మండలంలోని పత్తిపాక గ్రామ రైతులు మంగళవారం ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ (ఎఫ్‌పీఓ)లో రూ.1000తో సభ్యత్వం పొందారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. రైతులు ఎఫ్‌పీఓ స్కీమ్‌లో చేరేందుకు ఉత్సాహం కనబరుస్తున్నారని అన్నారు. రైతులు సహకార సంఘం అభివృద్ధిలో పాలుపంచుకోవాలని పిలుపునిచ్చారు. పీఏసీఎస్ డైరెక్టర్ ప్రకాశ్, జయశ్యాంసుందర్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ జయపాల్‌రెడ్డి, రైతులు జయ పాల్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, రఘుపాల్‌రెడ్డి, తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ

నర్సంపేట : గోవాలో ఆగస్టు 7న తలపెట్టిన అఖిల భారత జాతీయ ఓబీసీ పదో మహాసభ వాల్‌పోస్టర్లను పట్టణంలోని కార్యాలయంలో బీసీ సంక్షేమ సంఘం పట్టణ ఉపాధ్యక్షుడు మద్దెల శ్యాంకుమార్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ మంగళవారం ఆవిష్కరించారు.